# అరుణ

రచన: శ్రీమతి వసంత ఆర్.

స్త్రీకి కావలసిందేమిటి? వయసు వచ్చే అంతవరకు తల్లి తండ్రుల నీడల్లో వుంటుంది. ఆటు తర్వాత వారి నిర్ణయ ప్రకారం నిర్ణయించిన వ్యక్తిని, భగవంతుడు అనుగ్రహించిన భర్తను, పెండ్లాడి వారితో సంసారం చేస్తూ, వారి అనుగ్రహం వలన, జీవిస్తూ వారి సంపాదనను సక్రమమైన రీతిలో ఖర్చు చేస్తూ జీవితాన్ని సాగిస్తుంది.

కాని భగవంతుడు ప్రతి మానవునికి ఏదో ఒక లోపం చేస్తూ వుంటాడు ఎందుకంటే "మానవునికి అన్ని సౌకర్యాలు కలుగ జేస్తే తన్ను మరచిపోతాడు కదా!... అని లోపం వుంచుతాడు."

నా పేరు అరుణ. నాకు నా అనే వార్లు ఎవ్వరు లేరు. నా తండ్రి చదువుకున్న వారు. బుద్ధిమంతుడైన వేణుని నాకిచ్చి పెండ్లి చేసి, కొంతకాలానికి కన్ను మూశారు. పోయిన జన్మలో నేను చేసుకున్న పూజాఫలితం నా భర్త నాకు ఏ కష్టం లేకుండా, నా మనసు తెలిసి నడచుకొనేవారు. నేను కూడ, వారికి ఏ బాధలు కలుగకుండా ఎటువంటి పరిస్థితిలోను వారి మనసు ఎరిగి ప్రవర్తించేదాన్ని, నిజం చెప్పాలంటే మేము ఒకరికొకరు మనసులు అర్థం చేసుకొని సంసారాన్ని నడచుకొనే వాళ్లము.

నేను కష్టంలో అయిన సుఖంలో అయిన భగవంతుని ఎన్నడూ మరచి పోలేదు. నాకు దేవుని మీద చాలా నమ్మకం వుంది. అందువలన ప్రతి రోజు స్నానం చేయగానే పూజా మందిరానికి వచ్చి పూజలు చేసి "భగవంతుడా! నన్ను నా భర్తను ఏ కష్టాలు కలుగకుండా చల్లగా చూడు." అని ప్రార్థించేదాన్ని. ఆ దేవుడు కూడా నిర్మలమైన నా ప్రార్థన మన్నించి మాకు ఏ లోటు లేకుండా చల్లగా చూస్తూ వచ్చాడు.

కాల చక్రంలో కొన్నాళ్లు వెలుతురు, తర్వాత చీకటి వుంటుంది. ఆ విధంగా మంచి రోజులు కొన్ని రోజులు, తర్వాత కష్టకాలం వచ్చింది. ఆ దేవునికి కూడా మామీద చిన్న చూపు కలిగింది. ఎంతో సంతోషంగా వుండే నా భర్త వేణు ఎందుకో కొన్నాళ్ళుగా నీరసంగా వుంటూ వచ్చారు. వారిని కారణం అడిగితే ఆఫీసులో పనులు వుండనో! లేక నీరసంగా వుండనో! బదులు చెప్పేవారు. ఇలాగే కొద్ది రోజులు గడిచినవి.

ఒకనాడు సాయంకాలం 7 గం॥ లకు నా భర్త వేణు ఆఫీసునుండి నీరసంగా వచ్చి స్పృహ లేక మంచం మీద పడిపోయారు. ఆ సమయంలో వారిని చూడగానే నాకు కాళ్లు చేతులు ఆడటం లేదు. సంతోషంగా వుంటూ వుండే నాకు ఒకేసారి ఏడ్పు వచ్చింది. అలాగ ఏడుస్తూ...ఏమండి! ఏమండి!... అని పలకరించాను.

కాని వారు పలుకలేదు. వెంటనే డాక్టరును పిలుచుకొని వచ్చి చూపించాను.

డాక్టరు మావారిని చాలా సేపు పరీక్ష చేశారు. ఇంతకు ముందెన్నడూ యిలాగా స్పృహ లేక పడిపోయారా? అన్నారు. నేను "లేదండి! ఇదే మొదటి సారి నేను చూడడం" అంటూ ఏడుస్తూ జవాబు యిచ్చాను.

డాక్టరు వారికి ఇన్‌జక్షన్ యిచ్చి "మరేమి ఫరవాలేదు. ఇన్‌జక్షన్ యిచ్చాను" అరగంటలో స్పృహ వస్తుంది. అని చెప్పి మరేదో చెప్పడానికి సంకోచించారు.

అంతలో నేను "చెప్పండి డాక్టరుగారు! మీరు

---

సంబంధం ఖాయం అయిపోయింది మరి పెళ్ళివద్దని తల్లి దండ్రులు బలవంతం చేయసాగారు.

నాన్నా వాళ్ళకి నేను చదవటం ఇష్టమే ఆరోజు అతని చెల్లెలు ఇంకా చదువుతారా ఆపేయకండి చదవండని అన్నది. ఈ ఒక్క ఏడాది చదివేస్తే నా డిగ్రీ వచ్చేస్తుంది. ఒక్కసారి వెళ్ళి నా ఫ్రెండ్సుకి చెప్పొస్తా ఈ సంగతి అంది కవిత.

(సశేషం)

చెప్పే మాటల్లోనే నా నమ్మకం నిలబడుతుంది'' అని చెప్పాను.

"మరేం లేదమ్మా! మీవారికి కేన్సర్! అది యిప్పుడిప్పుడే ప్రారంభ దశలో వుంది. మూడు నెలలు హాస్పిటల్‌లో వుండి ట్రీట్‌మెంటు తీసుకుంటే తప్పక కుదుట పడుతుంది. అలా నయం కాకపోతే చిన్న ఆపరేషన్‌తో మీవారిని ఆరోగ్యవంతులుగా చేయవచ్చును'' అని అన్నారు. డాక్టరు చెప్పిన మాటలను విని ఒక నిముషం నా ప్రాణం పోయినట్లు అనిపించింది. కొంత వరకు ధైర్యం తెచ్చుకొని "డాక్టరు! మావారి కోసం నేనేమైన చేస్తాను. నా ప్రాణాలు యిమ్మన్న యిస్తాను. రేపే మావారిని హాస్పిటల్‌లో చేర్పిస్తాను. అన్నిటికి ఫీజు ఎంత అవుతుంది. అని సందేహిస్తూ అడిగాను.

డాక్టరు నా సందేహాన్ని చూచి "మరేం కాదమ్మ రెండు వేలు రూ,లు అవుతుంది. అనగా సరే అన్నాను. డాక్టరు నీ లాంటి ధైర్యం అందరికి వుంటే రోగం యిట్టే మాయమౌతుంది. నీ ధైర్యమే మీ వారిని బ్రతికిస్తుంది. నేను నా సాయశక్తుల మందులిచ్చి తప్పక వేణుని కాపాడుతాను'' అని ఒక లెటరు వ్రాసి యిస్తూ-

"రేపే హాస్పిటల్‌లో చేర్పించు'' అని చెప్పి వెళ్ళిపోయారు డాక్టరు.

నాకు ఏమి చేయాలో తెలియకుండా వుంది. ఒక ప్రక్క నా భర్త పరిస్థితి, మరి యొక ప్రక్క రేపు బెడ్డులో చేర్పించగానే డాక్టరుగారికి వెయ్యి రూపాయలు అయిన ఫీజు యిచ్చి, మిగతా తర్వాత ఇస్తానని చెప్పవచ్చును. చేతిలో చిల్లిగవ్వలేదు. వెయ్యిరూపాయలను ఎక్కడనుండి తీసుక రావడం, ఎవరిస్తారు?

ఇలాగ ఆలోచిస్తూ మావారి దగ్గర వెళ్ళాను. వారు కదులుతూ "దాహం దాహం'' అని మెలుకువ లోనికి వచ్చారు. దాహానికి నీళ్ళు యిచ్చాను. వారు కళ్లు తెరచి నేను ఏడుస్తూ వుండడం చూచి.

"అరుణ! ఎందుకు ఏడుస్తావు? నాకంటే అదృష్టవంతుడు యీ లోకంలో లేడు. ఎందుకంటే నీలాంటి దేవతను భార్యగా పొందటం నా పుణ్యం. ఇంక ఏమైనా నేను ఫరవాలేదు'' అన్నారు.

వస్తున్న దుఃఖాని ఆపుకోలేక బోరున ఏడ్చాను, నాచేతులతో వారి నోటివద్ద అడ్డం పెడుతూ "అంత మాట అనకండి మీరే నా సర్వస్వం. మీరులేని రోజు నా జీవితం ఎందుకు? మిమ్మల్ని బ్రతికించుకుంటాను'' అని చెప్పాను.

వేణు "పిచ్చిదానా! నాకు వచ్చింది మామూలు జబ్బు అనుకున్నావా? డబ్బుందే వాళ్లకు రావలసిన జబ్బు యిది. నాలాటి పేదవానికి వచ్చింది. ధనవంతులే ఎంతో డబ్బు ఖర్చు పెట్టి బాగుచేసుకోలేక పోయారు. నాకు నయం అవుతుందా?'' అని చెప్పబోయారు.

నేను "తప్పక నయమౌతుందని డాక్టరు అన్నారు. మీరు ఏ ఆలోచనలు పెట్టుకోవద్దండి రేపే హాస్పిటల్‌లో చేర్పించమని ట్రీట్‌మెంటు ఇస్తానన్నారు; డాక్టరు'' అని మావారికి ఆ రోజు రాత్రి పాలు బ్రెడ్డు యిచ్చి హాయిగా నిదుర పోనిచ్చాను.

వారు నిద్ర పోగానే నాకు నిద్ర పట్టలేదు. ఒక ప్రక్క కండ్ల నుండి నాకు తెలియకుండా కండా నీళ్లు కారి పోతుంది. నిర్మలమైన వారి ముఖం నిద్రలో చూస్తూ వుండగా ఎక్కడ నాకు అందకుండా పోతారో అని బాధగా ఏడుపు వచ్చేది. అయినా ధైర్యంగా వుండాలని కన్నీళ్లు తుడుచుకున్నాను.

డాక్టరు ఇదే మొదటి దశగా కేన్సర్ ప్రారంభం హాస్పిటల్‌లో ట్రీట్‌మెంటు చేయించుకుంటే నయి పోతుందన్నారు. ఇలాగ భయపడవలసిన పని లేదని తలచ ధైర్యం కలిగింది

ఇలాగ ఎంతసేపు ఆలోచించానో నాకే తెలియదు గంట 'టంగ్, టంగ్'' మని ఆరు కొట్టడం వలన యీ లోకంలోనికి వచ్చాను.

ఉదయం ఆరు కావడం వలన నిద్రపోలేక, పోయాను. అయినా నిద్ర కూడ నా పరిస్థితి తెలిసి నా దగ్గరకు రాలేకపోయింది. నేను స్నానం చేసి బట్టలు వేసుకొని మావారికి పాలు ఆహారం యిచ్చి ఆ రోజు హాస్పిటల్‌లో అడ్మిట్ చేశాను. మందుల ఫీజు కొరకు నా నగలు అమ్మి వెయ్యి రూ,లు డాక్టర దగ్గర యిచ్చాను. మిగత నెల రోజులల్లో ఇస్తానన్నాను. అందుకు డాక్టరు కూడ "సరే'' నన్నారు.

"మావారు జబ్బుతో హాస్పిటల్లో, నేను ఇంట్లో వుంటే జబ్బు ఎలా నయమౌతుంది. పైగా ఒక నెలలో వెయ్యి రూ. లు మరలా డాక్టరు ఫీజు కట్టాలి ఎలాగ?" అందుకని ఒక ప్రైయివేట్ కంపెనీలో స్టెనోగా చేరాను. నెలకు మూడు వందలు జీతం, నా భర్త బాగు కోసం రాత్రి పగలు కష్టపడమంటేను కష్టపడేదాన్ని, ఓవర్ టైములు కూడా చేసేదాన్ని, కాని వెయ్యి రూ. లు ఒక నెల్లో ఎలా సంపాదించాలా? అని బాధగా వుండేది.

ఈ లోకం చాలా చెడ్డది. ఏ స్త్రీ అయినా యింట్లో కష్టం కోసం బ్రతుకు తెరువు కోసం, వుద్యోగం చేస్తే రోమియోలు ఏవేవో కథలు అల్లుతారు. అందమైన ఆడది వీధిన పోతూ వుంటే ఎంతమంది మగరాయులు చేటలాంటి కండ్లతో అంతా ఆ అమ్మాయినే చూస్తూ వుంటారు. అది పబ్లిక్ రోడ్డు చూడటానికి అందరికి స్వాతంత్రం వున్నది.

ఆడది మగవాళ్ల మధ్య వుద్యోగం చేస్తుంటే, తమ పనులు వదలి ఆడదాన్నే చూస్తూ వుంటారు కొందరు. "వారికి అక్కా చెల్లెలు, తల్లి వున్నారు అనే భావమే కనిపించదు."

నేను నా లక్ష్య సాధన కోసం పనిలోకి వచ్చాను. ఒకటే భావం "నా భర్తను కాపాడుకోవాలి" అనే భావం వున్నందువలన నా పనులు యంత్రం లాగా చేసుకుంటూ పోయేదాన్ని, ఎవరిని చూచే దాన్ని కాదు. టైపు రైటరు ముందు తల వంచి పనులు చేసుకుంటూ వంచిన తలను సాయంకాలానికి ఎత్తేదాన్ని. ఓవర్ టైమ్ వుంటే ఆఫీసులో రాత్రి 8 గం. లు దాకా పని చేసే దాన్ని.

ఇటు వుద్యోగం చేస్తూ ప్రతి రోజు హాస్పిటల్ కు వెళ్ళి మావారిని గురించి, తగు జాగ్రత్తగా చూసేదాన్ని వారికి ఏది కావాలన్న, మందులు తీసి యిస్తూ వచ్చాను. డాక్టరు మావారి జబ్బు బాగు కావాలని స్పెషల్ గా శ్రద్ధ తీసుకుంటూ వచ్చారు.

ఆరోజు మావారిని చూసి "ఏమండి! మీతో ఒక విషయం చెప్పాలనుకున్నాను" అని సంకోచిస్తూ వుండగా,

"అరుణ! నీ మనసులో వుండే సందేహం నాకు తెలుసు. నేను జబ్బుతో మంచం పట్టాను. మన జీవితం సాగాలంటే నీవైన వుద్యోగం చేయాలంటావు. అంతేనా' అని అన్నారు మావారు.

నేను ఆశ్చర్యంతో నా మనసులోని మాట ఎలా తెలుసుకున్నారా అని నాలో అనుకున్నాను మరల "అది కాదండి మీకు నయం అయ్యేవరకు యీ రెండు నెలలు స్టెనోగా ఒక కంపెనీలో పని చేస్తాను. మనకు ఎవ్వరున్నారు చెప్పండి. నేను చదివింది యీ సమయంలో మీకు సహాయపడక పోతే ఎందుకు నా చదువు కాదు కండి" అని దీనంగా బ్రతిమాలాను.

"అరుణ! ఈ లోకం ఒక మురికి గుంటలాంటిది. అందు మంచి నీళ్ళ కోసం దిగామంటే, నీళ్లు దొరకదు కదా, అవమానాలే వస్తుంది. ఆడవాళ్లు బ్రతుకు తెరువు కోసం వుద్యోగం చేస్తే ఎంతటి మంచి వాళ్లను అయినా లొంగదీసి నాశనం చేస్తారు కొందరు దుర్మార్గులు. ఇది నా జీవితంలో నేర్చుకున్న అనుభవాలు" అని అన్నారు

నేను "మీరేమి భయపడకండి, మన మనసు మంచి దైయితే ఎటువంటి ఆపదలు రావు. అయినా మీరు కోలుకున్న తర్వాత యీ వుద్యోగాన్ని వదిలేస్తాను." అని చెప్పాను.

మావారు నా పరిస్థితి చూచి "పిచ్చిదానా! నాకు ఎవరున్నారు నీవు నేను, నాకు నీవు ప్రాణం. నీకు ఏమైన జరిగితే అది భరించే శక్తి నాకు లేదు" అన్నారు భారంతో.

ఇలాగా కాలం గడుస్తూ వచ్చింది. నాకు రోజులు దగ్గర పడుతూ వుంటే భయం దిగులు ఆవరించింది. కాలం మనకోసం ఆగుతుందా? ఒక నెల గడిచింది. నా జీతం, ఓవర్ టైమ్స్ అంతా కలిసి 600 రూ. లు వచ్చింది. ఇంకా నాలుగు వందలు వుంటే చెప్పిన గడువుకు డాక్టరు ఫీజు ఇచ్చుకోవచ్చును. ఇలా ఆలోచిస్తూ ఆ రోజు ఆఫీసుకు వచ్చాను.

ప్యూన్ 'అమ్మ! మేనేజరు మిమ్మల్ని పిలుస్తున్నారు" అన్నాడు. మా మేనేజరు ప్రసాద్ గారు ఒక రకపు

మరిచి. అతను కూడా అతని కనిపిస్తే ఒక విధంగా చూస్తాడు. అయిత నేను పనిలో చేరి ఒక నెల కావస్తుంది. నా దగ్గర అనవసరంగా యీ నెల రోజుల్లో సహాయపడ్డది లేదు. ధైర్యంతో రూమును వెళ్ళాను.

మేనేజరు ప్రసాద్ "అరుణ! మీరు యీ రోజు రాత్రి ఓవర్ టైం చేయండి ఎన్ని గంటలు అయినను ముఖ్యమైన వుత్తరాలు టైపు చేయవలసి వుంటుంది. కొన్ని లెటర్లు నేను చెప్తాను. అర్జంటుగా పూర్తి చేసి పోస్టు చెయ్యాల్సినవి కొన్ని పంపాలి. ఈ రాత్రికి యిక్కడనే భోజనం వస్తుంది" అన్నాడు.

ఆ రోజు ఓవర్ టైం చేయాలని హోటల్ కెళ్ళి టిఫిన్ తిని సాయంత్రం ఏడు గంటలకంతా వచ్చి కొన్ని కాగితాలు టైపు చేస్తూ వుండిపోయాను. మా మేనేజరు ఎప్పుడు వచ్చింది నాకు తెలియలేదు.

రాత్రి 8 గంటలు కావచ్చింది. అప్పుడు ఆఫీసులో నేను మా మేనేజరు ప్రసాద్, ప్యూను వున్నాము. ప్యూను "అమ్మా! అయ్యగారు పిలుస్తున్నారు" అన్నాడు.

నేను లోనికి వెళ్ళాను. ఆయన కొన్ని లెటర్లు డిక్టేట్ చేస్తూ వచ్చారు. నేను తల వంచుకొని వ్రాసుకుంటూ వుండిపోయాను. కొంచెం సేపట్లో నా చెయ్యి మీద మెత్తటి వస్తువు తగిలింది. భయంతో తల త్రిప్పి పైకి చూశాను. ప్రసాద్ నా చెయ్యి పట్టుకొని—

"అరుణ! నీలాంటి స్త్రీని ఎన్నడూ చూడలేదు. యవ్వనవతం నీ అందం, నన్ను ముంచేస్తుంది. నన్ను కాదనకు" అని ఏదేదో అంటు వున్నారు.

నేను చెయ్యి విదిలించుకొని "సార్! మీ క్రింద పని చేసే నన్ను యిలా చూడడం మంచిది కాదు. యజమాని తన క్రింద పని చేసే వార్ని బిడ్డలాగ చూసుకోవాలి. మీకే యింతటి నీచానికి దిగ జారడం ఆశ్చర్యంగా వుంది" అని గబగబ తలుపు దగ్గర వచ్చి తలుపు తెరవ టానికి ప్రయత్నించాను. తలుపు తెరుచుకోలేదు.

ప్రసాద్ నవ్వుతూ "ముందు జాగ్రత్తతో యిక్కడకు వచ్చాను. నన్ను కాదని ఏ అమ్మాయి తప్పించుకోలేదు." అని పైన పడ్డాడు. నేను విడిపించుకోవాలని ప్రయత్నం

(3)

చేశాను. సామాన్యముగ వదిలే విధంగా కనిపించలేదు. బలం కొద్దీ ఒక్క నెట్టు నెట్టాను అతను దూరంగా పడిపోయాడు.

నేను గబగబ మేనేజరు టేబుల్ దగ్గర వెళ్ళి డ్రాయరును బయటకు లాగాను. అందు కత్తి వుండడం చూశాను. దానితో మా మేనేజరు, అప్పుడప్పుడు కలర్లు కోసేవారు. దాన్ని తీసి వెనక వుంచుకున్నాను. ప్రసాద్ "నన్ను కాదనకు!" అని గట్టిగా కౌగలించుకో బోయాడు. వెంటనే ఆ కత్తిని అతని కడుపులో పొడిచాను. అతను క్రింద పడిపోయారు. రక్తం కాలువలా ప్రవహించింది. నేను ఆ దృశ్యాన్ని చూచి అలాగే నిలబడిపోయాను. ప్యూన్ తలుపు తెరిచి యీ దృశ్యాన్ని చూచి పోలీసులకు ఫోన్ చేశాడు.

ఆటు తర్వాత ప్రసాద్ శరీరాన్ని హాస్పిటల్ కు తీసుకుపోవడం, నన్ను అరెస్టు చెయ్యడం, అంతా మీకు తెలిసిందే అని అరుణ ఏడుస్తు పోలీసు ఇన్ స్పెక్టరు ముందు తన కథను చెప్పింది.

ఇన్ స్పెక్టరు దీనంగా తన విచారాన్ని తెలిపాడు.

అరుణ "ఇన్ స్పెక్టర్! ఇప్పుడు చెప్పండి నేను చేసింది తప్పా? ఇలా శీలాన్ని అపహరించే దుర్మార్గుని ఏం చెయ్యాలి. జీవితంలో బాధపడే స్త్రీలు వుద్యోగాలకి వస్తే పెద్దవార్ల కబంధహస్తాలలో నలిగిపోవలసిందేనా? దీనికి తరుణోపాయం లేదా?" అని ఏడ్చింది.

ఇన్ స్పెక్టర్ "అమ్మా అరుణ! నీ కథ వింటూంటే నాకే బాధగా వుంది. ఇలాంటి దుర్మార్గులు దేశంలో చాలా మంది వున్నారు. వారు కూడ అక్క చెల్లెండ్రతో పుట్టామని తెలుసుకుంటే ఇటువంటి నీచపు పని చేసి వుండరు. మా డ్యూటీ మేము చెయ్యక తప్పదు" అని విచారించాడు.

ఇంతలో కానిస్టేబుల్ సెల్యూట్ చేసి "సార్" అంటు ఒక కాగితాన్ని ఇచ్చాడు. ఇన్ స్పెక్టర్ ఆ కాగితాన్ని చదివి సంతోషంతో—

"అమ్మా అరుణ! నీవు అదృష్టవంతురాలవు. ప్రసాద్ హాస్పిటల్ లో చనిపోతూ నీవు నిరపరాధివని, చెప్పి

చనిపోయాడు. ఇదిగో అతని స్టేట్‌మెంటు" అని చూపించాడు.

అరుణ దాన్ని చదివి ఎంతో మురిసిపోయింది. ఇన్‌స్పెక్టరు విడుదల చేయగా సంతోషంతో "వస్తానండి మీ మేలు ఎన్నడూ మరువను" అన్నాను.

సంతోషంతో "నాదేముందమ్మా! మంచి వాళ్లను భగవంతుడు తప్పక సహాయం చేస్తాడు. వెళ్ళిరామ్మా!" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

గబగబ హాస్పిటల్‌కు వెళ్ళాను. నా సంగతి మా వారికి తెలిసిపోయింది. ఏడుస్తూ వెళ్ళి వారి పాదాల మీద పడిపోయాను.

"నన్ను క్షమించండి. మీ మాట కాదన్నందు నాకు తగిన శిక్షే జరిగింది. భగవంతుని అనుగ్రహం వలన నిరపరాధినిగా బయటపడ్డాను. లేకుంటే ఏమైపోయే దాన్ని" అని ఏడుస్తూ వుండడం చూచి వేణు.


"అరుణా! నీ తప్పు ఏమీ లేదు. యీ లోకమే అక్రమాలకు, దుర్మార్గానికి అలవాటు పడ్డది. స్త్రీని దేవతగా పూజించే కాలం ఏనాడో పోయింది. అందువలననే కొందరు నీచానికి పాల్పడ్డారు" అన్నాడు.

అరుణ "ఏమండి నాకు ఏమీ వద్దు. మీరే నాక్కావాలి. నా దైవం నా దగ్గర వుంటే అదే చాలు. నేను ఎక్కడకు వెళ్ళను" అని ఏడుస్తూ వేణు భుజాల మీద పడిపోయింది. వేణు చిన్నపిల్లవాణ్ణి బుజ్జగిస్తున్నట్లు తల నిమిరాడు.

డాక్టరు లోనికి వస్తూ "హల్లో వేణు! మీకు జబ్బు నయమయింది. ఈ ఒక్క వేళగా యిస్తున్న మందులు, ఇన్‌జక్షన్ వలన పూర్తిగా కోలుకున్నారు. రేపే మీరు యింటికి వెళ్ళవచ్చును" అన్నాడు.

అరుణ "డాక్టరు! మీ మేలు ఎన్నటికీ మరువను. నా భర్తను నాకు దక్కించారు." అన్నది సంతోషంగా.

డాక్టరు "నాదేముందమ్మ మీలాంటి మంచి మనసుకల వారికి అన్నీ మంచివిగానే జరుగుతుందని" చెప్పి వెళ్ళిపోయారు.



సుప్రసిద్ధ సినిమా నటులు శ్రీ కె. సత్యనారాయణకు ఏలూరు ఫిల్మ్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాది శ్రీ పుష్య రామారావు గొప్ప సన్మానాన్ని సగారు.